https://teluguislam.net



# ఆత్మ దేహాన్ని వీడిన తర్వాత ఎక్కడ ఉంటుంది?

## 144వ అంశం :

దైవప్రవక్త (సల్లం) మరణం తర్వాత నుంచి ఆయన పవిత్రాత్మ దైవ సింహాసనం సమీపాన ఉన్న జన్నతుల్ ఫిర్‌దౌస్‌లోని అత్యున్నత స్థానంలో ఉంటుంది.

عَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ رَضِىَ اللّٰهُ عَنْهُ قَالَ كَانَ النَّبِىُّ ﷺ اِذَا صَلّٰى صَلاَةً اَقْبَلَ عَلَيْنَا بِوَجْهِهٖ فَقَالَ مَنْ رَّاٰى مِنكُمُ اللَّيْلَةَ رُؤْيَا قَالَ فَاِنْ رَّاٰى اَحَدٌ قَصَّهَا فَيَقُوْلُ مَا شَاءَ اللّٰهُ فَسَاَلَنَا يَوْمًا فَقَالَ هَلْ رَّاٰى مِنْكُم اَحَدٌ رُؤْيَا قُلْنَا لاَ قَالَ لٰكِنِّىْ رَاَيْتُ اللَّيْلَةَ رَجُلَيْنِ اِتَيَانِىْ ..........(قَالَ اَحَدُهُمَا) اَنَا جِبْرِيْلُ وَ هٰذَا مِيْكَائِيْلُ فَارْفَعْ رَاْسَكَ فَرَفَعْتُ رَاْسِىْ فَاِذَا فَوْقِىْ مِثْلَ السَّحَابِ قَالاَ ذٰلِكَ مَنْزِلُكَ فَقُلْتُ دَعَانِىْ اَدْخُلْ مَنْزِلِىْ قَالاَ اِنَّهٗ بَقِىَ لَكَ عُمْرٌ لَمْ تَسْتَكْمِلْهُ فَلَوِاسْتَكْمَلْتَ اَتَيْتَ مَنْزِلَكَ . رَوَاهُ الْبُخَارِىُّ

హజ్రత్ సమురా బిన్ జుందుబ్ (రజి) కథనం దైవప్రవక్త (సల్లం) (ఫజ్ర్ నమాజ్ తర్వాత) మావైపు తిరిగి "రాత్రి మీలో ఎవరైనా కలగన్నారా?" అని అడిగేవారు. ఎవరైనా కల చూసి ఉంటే ఆయన దైవాభీష్టం ప్రకారం ఆ కలకు భావం వివరించేవారు. ఒకరోజు ఆయన మమ్మల్ని "మీలో ఎవరైనా రాత్రి కలగన్నారా?" అని అడిగారు. మేము లేదన్నాము. అప్పుడు ఆయన ఇలా చెప్పారు: సరే రాత్రి నేనొక కలచూశాను. అందులో నా దగ్గరికి ఇద్దరు మనుషులు వచ్చారు. (వారిలో ఒకరు) "నేను జిబ్రయీల్‌ను, ఈయన మీకాయిల్. తలపైకెత్తండి" అని అన్నారు. నేను తలపైకెత్తి చూస్తే నామీద మబ్బు లాంటి వస్తువేదో కనిపించింది.? "ఇది (స్వర్గంలోని) మీ భవనం" అని వారిద్దరు చెప్పారు. నేను "కాస్త తప్పుకోండి, నేను నా భవనంలోకి వెళ్ళి (అది ఎలా ఉందో) చూస్తాను" అని అడిగాను. అందుకు వారు ((ప్రపంచంలో మీ జీవితం ఇంకా కాస్త మిగిలి ఉంది. మీరు ఇంకా దాన్ని పూర్తి చేయలేదు. మీరు మీ ఆయుష్షును పూర్తిచేసుకొని ఉన్నట్లయితే మీ భవనంలోకి వెళ్ళగలిగే వారు" అని అన్నారు.

(బుఖారీ)[1]

## 145వ అంశం :

విశ్వాసుల్లో కొందరి ఆత్మలు స్వర్గంలో ఉంటాయి.

---

1) కితాబుల్ జనాయెజ్ బాబు మాఖీల ఫీ ఔలాదిల్ ముష్రికీన్. బాబు-2

https://teluguislam.net



عَنْ عَبْدِ الرَّحْمٰنِ بْنِ كَعْبِ الْاَنْصَارِىِّ رَضِىَ اللّٰهُ عَنْهُ اَنَّهُ اَخْبَرَهُ اَنَّ اَبَاهُ كَانَ يُحَدِّثُ اَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ قَالَ (( اِنَّمَا نَسَمَةُ الْمُؤْمِنِ طَائِرٌ يَعْلَقُ فِىْ شَجَرِ الْجَنَّةِ حَتّٰى يَرْجِعَ اِلٰى جَسَدِهٖ يَوْمَ يُبْعَثُ )) رَوَاهُ ابْنُ مَاجَةَ (1) (صحيح)

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ కాబ్ అన్సారీ (రజి) కథనం ప్రకారం ఆయన తండ్రి దైవ ప్రవక్త (సల్లం) ఇలా అన్నారని ఆయన హదీసు వివరించేవారు: విశ్వాసి (మరణానంతరం) అతని ఆత్మ స్వర్గవృక్షాలపైన ఎగురుతూ తిరుగుతూ ఉంటుంది. చివరికి మృతులు లేపబడేరోజున ఆ ఆత్మ తిరిగి తన దేహంలోకి పంపబడుతుంది. ★

(ఇబ్నెమాజా-సహీహ్)

## 146వ అంశం :

విశ్వాసుల్లో కొందరి ఆత్మలు ప్రళయం వరకూ "ఇల్లియ్యీన్"లో ఉంటాయి.

సూచన :- 27వ అంశం క్రింది హదీసు చూడండి.

## 147వ అంశం :

అమరవీరుల ఆత్మలు స్వర్గంలో పచ్చని పక్షుల ఆకారంలో దైవ సింహాసనానికి వేలాడబడివున్న గాజు కుప్పెల్లో ఉంటాయి.

عَنْ مَسْرُوْقٍ قَالَ سَأَلْنَا عَبْدَاللّٰهِ عَنْ هٰذِهِ الْآيَةِ ﴿وَ لَا تَحْسَبَنَّ الَّذِيْنَ قُتِلُوْا فِىْ سَبِيْلِ اللّٰهِ اَمْوَاتًا بَلْ اَحْيَآءٌ عِنْدَ رَبِّهِمْ يُرْزَقُوْنَ﴾ (آل عمران : 169) قَالَ اَمَا اِنَّا قَدْ سَأَلْنَا عَنْ ذٰلِكَ فَقَالَ (( اَرْوَاحُهُمْ فِىْ جَوْفِ طَيْرٍ خُضْرٍ، لَهَا قَنَادِيْلُ مُعَلَّقَةٌ بِالْعَرْشِ تَسْرَحُ مِنَ الْجَنَّةِ حَيْثُ شَاءَتْ ثُمَّ تَأْوِىْ اِلٰى تِلْكَ الْقَنَادِيْلِ فَاطَّلَعَ اِلَيْهِمْ رَبُّهُمْ اطِّلَاعَةً فَقَالَ : هَلْ تَشْتَهُوْنَ شَيْئًا ؟ قَالُوْا اَىَّ شَىْءٍ نَشْتَهِىْ ؟ وَ نَحْنُ نَسْرَحُ مِنَ الْجَنَّةِ حَيْثُ شِئْنَا ، فَفَعَلَ ذٰلِكَ بِهِمْ ثَلَاثَ مَرَّاتٍ ، فَلَمَّا رَاَوْا اَنَّهُمْ لَنْ يُتْرَكُوْا مِنْ اَنْ يُسْأَلُوْا قَالُوْا : يَا رَبِّ ! نُرِيْدُ اَنْ تَرُدَّ اَرْوَاحَنَا فِىْ اَجْسَادِنَا حَتّٰى نُقْتَلَ فِىْ سَبِيْلِكَ مَرَّةً اُخْرٰى فَلَمَّا رَاٰى اَنْ لَيْسَ لَهُمْ حَاجَةٌ تُرِكُوْا )) رَوَاهُ مُسْلِمٌ (2)

---

★ కితాబుజ్జుహద్, బాబు జిక్రిల్ ఖబ్రి (2/3446)

https://teluguislam.net



హజ్రత్ మస్‌రూఖ్ (రజి) కథనం: మేము అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి)ను ఈ దివ్యఖుర్‌అన్ సూక్తి "అల్లాహ్ మార్గంలో చంపబడ్డ వారిని మృతులుగా భావించకండి. వాస్తవానికి వారు సజీవులే. తమ ప్రభువు వద్ద జీవికను పొందుతున్నారు". (అలి ఇమ్రాన్ : 169వ సూక్తి) భావం ఏమిటి?" అని అడిగాం. అందుకు అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ ఇలా చెప్పారు: మేము ఈ సూక్తి భావం గురించి దైవప్రవక్త (సల్లం)ను అడిగాం. ఆయన దీని భావం ఇదని చెప్పారు: అమరవీరుల ఆత్మలు పచ్చని పక్షుల ఆకారంలో దైవ సింహాసనానికి వేలాడబడివున్న గాజు కుప్పెల్లో ఉంటాయి. ఎప్పుడు తలచుకుంటే అప్పుడు స్వర్గంలో విహరించటానికి వెళ్ళి తిరిగి కుప్పెల్లోకి చేరుకుంటాయి. ఒకసారి వారి ప్రభువు వారివైపు దృష్టిసారించి "మీరు ఏం కోరుకుంటారు?" అని అడిగాడు. అందుకు ఆత్మలు "మేము స్వర్గంలో ఎక్కడికి వెళ్ళాలనుకుంటే అక్కడికి వెళ్ళి విహరించి వస్తున్నాం. మాకు ఇంకా ఏం కావాలి?" అని అన్నారు. అల్లాహ్ వారిని మూడు సార్లు అదే ప్రశ్న అడిగాడు. ఆఖరికి ఆత్మలు తాము ఏదో ఒకటి కోరుకోవటం తప్ప వేరేదారి లేదనుకొని "ప్రభూ! మా ఆత్మలు తిరిగి మా దేహాల్లోకి పంపించబడాలని, తర్వాత మేము నీ మార్గంలో మళ్ళీ చంపబడాలని మా కోరిక" అని విన్నవించుకున్నారు. దాంతో అల్లాహ్ వారికి ఇక ఏ కోరికా లేదని గ్రహించి వారిని అలాగే వదలి పెట్టేశాడు.

(ముస్లిం)[1]

## 148వ అంశం :

**అమరవీరుల్లో కొందరి ఆత్మలు స్వర్గద్వారం దగ్గర సెలయేరు ఒడ్డున పచ్చని గోపురాల్లో ఉంటాయి.**

**عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ (( اَلشُّهَدَآءُ عَلٰى بَارِقِ نَهْرٍ بِبَابِ الْجَنَّةِ فِىْ قُبَّةٍ خَضْرَآءَ يَخْرُجُ عَلَيْهِمْ رِزْقُهُمْ بُكْرَةً وَّ عَشِيًّا )) رَوَاهُ اَحْمَدُ وَ الطَّبَرَانِىُّ وَ الْحَاكِمُ**

**(حسن)**

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: (కొందరు) అమరవీరులు స్వర్గద్వారం వద్ద పారుతూ ఉండే అందమైన సెలయేరు ఒడ్డున పచ్చని గోపురాల్లో ఉన్నారు. అక్కడ వారికి ఉదయం సాయంత్రం ఆహారం ఇవ్వబడుతోంది. (తబ్రానీ, హాకిమ్ - హసన్)[2]

---

1) కితాబుల్ ఇమారహ్ బాబు బయాని అన్న అర్వాహష్షుహదా ఫిల్ జన్నతి.

2) అల్‌బానీగారి సహీహుల్ జామె అస్సగీర్ మూడో సంపుటి 3636వ హదీసు.